
వెల్దుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


కోనాపూర్‌లో కుటుంబ సభ్యులతో ఓటు వేయడానికి వస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి


శివ్వంపేటలో వసతుల కల్పన గురించి వృద్ధురాలిని అడిగి తెలుసుకుంటున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి


చేగుంటలో పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి


వెల్దుర్తిలో ఈవీఎం మిషన్ వద్ద వెలుతురు సరిగ్గా లేదని చూపిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

# మెదక్ జిల్లాలో ఓటింగ్ 86.69%

## రాష్ట్రంలోనే పోలింగ్‌లో మెదక్ టాప్

- చిన్న చిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- మెదక్ నియోజకవర్గంలో 85.03 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం
- మెదక్ జిల్లాలో మధ్యాహ్నం 1 గంట వరకే 50 శాతం పోలింగ్

**మెదక్ జిల్లాలో చిన్నచిన్న ఘటనలు** మినహా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోటెత్తారు. ఉదయం నుంచి పోలింగ్ స్టేషన్ల వద్ద బారులుతీరారు. గ్రామాల్లో ఉన్న ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరాల్లోని ప్రజలు పల్లెబాట పట్టారు. ఉదయం 11 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత అమాంతం పెరిగింది. రాత్రి 7 రగంటల వరకు మెదక్ నియోజకవర్గంలో 85.03 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా జిల్లాలో 88.69 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. చెదురు మదురు ఘటనలు మినహా మొత్తం 2 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తం కాగా, ఈనెల 3న ఫలితాలు వెలువడనున్నాయి.

*– మెదక్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*


చిన్నశంకరంపేటలో పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని


పోలింగ్ కేంద్రంలో పోలింగ్ వివరాలు తెలుసుకుంటున్న సునీతాలక్ష్మారెడ్డి


చిన్నశంకరంపేట: అంబాజిపేటలో ఓటు వేసేందుకు వెళ్తున్న వృద్ధురాలు


మెదక్ పట్టణంలో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత


చిలిపిచెడ్: చిట్కుల్ గ్రామంలో ఓటర్లను స్వాగతం పలుకుతున్న ఐకేపీ, అంగన్‌వాడీలు


చిలిపిచెడ్: చిట్కుల్ గ్రామంలో ఓటర్లను స్వాగతం పలుకుతున్న ఐకేపీ, అంగన్‌వాడీలు


రామాయపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎలక్షన్‌రెడ్డి దంపతులు, కుమారుడు


మనోహరాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్


మెదక్ పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకునేందకు తరలివస్తున్న ప్రజలు


కౌడిపల్లి మండల కేంద్రంలో సెల్ఫీ తీసుకున్న యువత

మెదక్‌లో ఓటర్ల భారీ క్యూ


మెదక్: మందులు అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది


చంటి బిడ్డతో పోలింగ్‌బూత్‌కు


చిన్నశంకరంపేటలో మందులు అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది


చిన్నశంకరంపేట: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న వృద్ధులు